తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
28 జూన్ 2024
పేజీలు : 08

# రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు



అస్తవ్యస్తంగా రోడ్డు పనులు

జనంసాక్షి ఎఫెక్ట్

- రోడ్డు పనులు పరిశీలించిన అధికారులు
- ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలు..
- "జనంసాక్షి" కథనానికి స్పందన..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): కాటారం మండలంలో అస్తవ్యస్తంగా జరుగుతున్న రోడ్డు పనులను గురువారం ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కాటారం మండలంలో జరుగుతున్న రోడ్డు పనులపై 'అస్తవ్యస్తంగా రోడ్డు పనులు' పేరుతో 'జనంసాక్షి' మినీలో గురువారం ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు పనులను గురువారం పర్యవేక్షించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం నుండి పెద్దపల్లి రూటులో 7.1/2 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గాను రూ.48 కోట్ల అంచనాతో రూ.32 కోట్లు మంజూరు అయ్యాయి. అందులో మూడు వంతెనలు నిర్మించాల్సి ఉంది. అయితే ఈ రోడ్డు పనులను మిగతా 2లో..

## ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మలుపు తిప్పిన పీవీ

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో, జూన్ 27 (జనం సాక్షి) : మాజీ ప్రధాని, భారతరత్న పివి నర్సింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మలుపు తిప్పారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. పివి నర్సింహారావు 103వ జయంతి (జూన్ 28)ని పురస్కరించుకుని దేశానికి పివి అందించిన అమూల్యమైన సేవలను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. పివి నర్సింహారావు పరచిన బాటలో నడిచి నేడు దేశం ప్రపంచంలో ఆర్థికంగా శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి అన్నారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన బహుభాషాకోవిదుడు, జ్ఞానసంపన్నుడు, తొలి తెలుగు ప్రధాని అయిన పివి నర్సింహారావు తెలంగాణ బిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, మిగతా 2లో..

## జనగామను ఆదర్శవంతంగా నిలపాలి

- కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ బ్యూరో, జూన్ 27 (జనం సాక్షి) : జిల్లాను ఆదర్శవంతంగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని మండలాల ,సీసీలు, ఎపిఎంలు, వీఓలకు మహిళా శక్తి పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని మరింత ఎక్కువగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. మిగతా 2లో..

## కంపుకొడుతున్న హనుమకొండ బస్ స్టేషన్

- ప్రవేశ ద్వారం వద్ద నిలిచిన మురుగునీరు
- ప్రయాణికులు, స్థానిక వ్యాపారుల అవస్థలు
- సంబంధిత అధికారులు పట్టించుకోవాలని డిమాండ్



వరంగల్ బ్యూరో, జూన్ 27 (జనం సాక్షి) : నిత్యం వేలాదిమంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే హనుమకొండ లోని ప్రధాన బస్ స్టేషన్ మురుగునీటి కంపుతో ఇబ్బంది కలిగిస్తుంది. ఈ పరిస్థితి గురువారం కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు ప్రాంతాలకు వెళ్లే ప్రధానమైన బస్ స్టేషన్ లో ఇలాంటి దుస్థితి ఏర్పడింది. బస్టాండ్ లోపటికి వెళ్లే ప్రధాన దారిలో పూర్తిగా మురికి నిలవడంతో ప్రయాణికులు లోపటికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఆ నీరు వర్షపు నీరు కాదు బస్టాండ్ లో ఉన్నటువంటి టాయిలెట్స్ మరుగుదొడ్ల నుంచి లీకైన మురికినీరు ప్రవేశద్వారం వద్ద నిలిచినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రయాణికులు ముక్కులు మూసుకొని లోపటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా బస్టాండ్ లో బస్టాండ్ ప్రాంతంలో వివిధ వ్యాపారస్తులు దుకాణదారులు కూడా కంపు వాసన భరించలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తమ వ్యాపార సంస్థలను మూసివేసి ఉంచారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది మురుగనీరు నిలవకుండా బస్టాండ్ ప్రాంతాన్ని, ప్రవేశ ద్వారం ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.



# అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో గురువారం మీడియాతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీడియా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన ఒరవడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధిపై తన ప్రాధామ్యాలను పాత్రికేయులతో పంచుకున్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా ప్రమాణాలు పెరుగుదలకు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చేపట్టిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపుతామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరుస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించు కునేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలు మొదలుకొని సర్వజన ఆసుపత్రి వరకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి మండలాల వారిగా ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టరేట్ ముందు పాత్రికేయులకు కేటాయించిన స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50% శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు పాల్గొన్నారు.



# జనగామను ఆదర్శవంతంగా నిలపాలి

జిల్లా వ్యాప్తంగా మొత్తం (12) మండలాల వారీగా (466) మంది వీఓలు, (11,201) స్వయం సహాయక సంఘాలు, (1,25,716) మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. జిల్లాలో ఈ సంఘాల ద్వారా మహిళలకు లక్ష్యానికి మించి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పనలో అభివృద్ధి సాధించిన సీసీలు, వీఓలను కలెక్టర్ అభినందించారు. ప్రధానం గా ఏ లబ్ధిదారులైనా మహిళా సంఘంలో తప్పనిసరిగా సభ్యులుగా ఉండాలన్నారు. ఏ పథకంలో అయినా సరే బ్యాంక్ లింకేజ్ ద్వారానే రుణాలు మంజూరు అవుతా యన్నారు. కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని వీఓలకు సూచించారు. అలాగే మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారీగా ప్రతి రోజూ సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నివేదికను కూడా సమర్పించాలని ఏపీఎం, డీపీఎం, సీసీలను ఆదేశించారు. అందరూ సమన్వయంతో పని చేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు మహిళా శక్తి పథకంపై సీసీలు, వీఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మొగులప్ప, డీవీహెచ్ఓ ఎస్ఎల్ మనోహర్, ఏపీడీ శ్రీనివాస రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు

మూడు బిట్లుగా విభజించారు. ఇటీవలె కాంట్రాక్టర్ కాటారం మండల కేంద్రం శివారు నుండి రోడ్డును యంత్రాలతో తవ్వకాలు చేపట్టారు. కాగా పనులను నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నాడని, రోడ్డు పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని విషయాలపై క్షణ్ణంగా తేటతెల్లం చేయడంతో ఆర్ అండ్ బి డీఈ రమేష్, ఏఈ అవినాష్ లు కాటారం నుండి పెద్దపల్లి రూటులో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. నిబంధనల కనుగుణంగా పనులు చేయాలని, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ కొడుతూ, రోడ్డురోలర్ తో చదును చేయాలని కాంట్రాక్టర్ ను మందలించారు. ప్రయాణీకుల ఇబ్బందులను, సమస్యలను వెలుగులోకి తెచ్చిన జనంసాక్షి కి, స్పందించిన అధికారుల తీరుకు ఈ ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేస్తున్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

● మృతుల కుటుంబాలకు రెండు లక్షల భీమా అందజేత



**వరంగల్ ప్రతినిధి, జూన్ 27 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు మరణించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తల కుటుంబాలకు 2 లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. గురువారం ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో మృతి చెందిన ఇరువురి కుటుంబాలకు నల్లబెల్లిలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచి ఒకరికి రెండు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేసి అండగా ఉంటామని కుటుంబానికి భరోసాని ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి 2 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉందని తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన రామవరం గ్రామానికి చెందిన జినుకల నాగరాజు, దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన మైనాల బాబు రావు ల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.4 లక్షల (ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున) చెక్కులను పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి, అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వచ్చే నెల ఆగస్టు వరకు పొడిగింపు చేయడం జరిగిందని ప్రకటించారు. కార్యక్రమంలో. దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు, ఎంపిటిసిలు: జగన్, మాజీ సర్పంచ్ లు: కొడారి రవి, వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు: వంగేటి అశోక్, కొమాండ్ల గోపాల్ రెడ్డి, ఈర్ల నర్సింహ రాములు, పాల్గొన్నారు.

# చెట్టుపల్లి శ్రీధర్ కుటుంబాన్ని అన్ని విధాల అనుకుంటాం



● టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

**మంగపేట జూన్ 27(జనంసాక్షి) :** మండలంలోని అకినేపెల్లి మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చెట్టుపల్లి శ్రీధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అలాగే 50 కేజీల బియ్యం జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ఆసరాగా వున్నవారిని కోల్పోవడం బాధాకరమే అయిన అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలలో శ్రీధర్ కుటుంబానికి ప్రాధాన్యతను ఇస్తామని తెలిపాడు. ఈ కార్యక్రమంలో అకినేపల్లి మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోయునుద్దీన్ స్థానిక కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ధూళిపాళ బాలకృష్ణ కటుకూరి శేషయ్య లక్కీ వెంకన్న తొండపు సంజీవ రెడ్డి శెట్టిపల్లి తాతయ్య చౌదరి వెంకటేశ్వర టెంట్ హౌస్ ప్రొప్రైటర్ ఇనుకుర్తి వెంకటేశ్వర్లు వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు శెట్టిపల్లి తిరుపతిరావు నేలపట్ల శేషారెడ్డి జడ్డి పూర్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఆటోలు డీ..

● ఒకరికి గాయాలు

**నూగూర్ వెంకటాపురం జూన్ 27(జనంసాక్షి):** వెంకటాపురం మండల కేంద్రం లోని దేవాలయ చెరువు వద్ద గురువారం రెండు ఆటోలు డీ కొని, ఒకరు గాయపడ్డారు. వివరాలప్రకారం రెండు ఆటోలు రామచంద్రపురం గ్రామానికి చెందినవని క్షత గాత్రులు తెలిపారు. మద్యం మత్తులో డ్రైవర్ ఎదురు గా వస్తున్న మరొక ఆటోని డీ కొన్నాయి. ఆటోలు ఉన్న ఒకరికి తలకు గాయాలు కావడం తోక్షత గాత్రుని చికిత్స నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వఆసుపత్రి కి తరలించారు. మరొక ఆటో లేపు కొని దెబ్బలు తగిలిన వారిని పట్టించు కోకుండా వెళ్లి పోయాడు. విరిపై తగు చర్యలు తీసుకోని శిక్షించాలని ప్రజలు కోరారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మలుపు తిప్పిన పీవీ

ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలందించి, దేశాన్ని అభ్యుదయ బాటలో నడిపించిన పివి నేటి యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తిప్రదాత అని మంత్రి సురేఖ అన్నారు.

## విద్యుత్ అధికారులతో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ఈస్ట్, జూన్ 27 (జనంసాక్షి) :** గురువారం హన్మకొండ కలెక్టరేట్ లో మంత్రి కొండా సురేఖ ప్రసంగిస్తుండగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం పై విద్యుత్ శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. ఈ మేరకు విద్యుత్ అధికారులు మంత్రి సురేఖను హన్మకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి స్పష్టతనిచ్చారు. రేపు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో తనిఖీలు చేస్తున్న సమయంలో జరిగిన పొరపాటుతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రి సురేఖకు వివరించారు. ఇది పవర్ కట్ కాదని స్పష్టం చేశారు. క్షణాల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని వారు మంత్రికి తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి పొరపాట్లు మరోమారు తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి సురేఖ విద్యుత్ అధికారులకు సూచించారు.



# వరంగల్ ఫైనల్ మాస్టర్ ప్లాన్‌పై సీఎంతో చర్చిస్తాం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- హనుమకొండ కలెక్టరేట్ లో మీడియా సమావేశం



**వరంగల్ బ్యూరో, జూన్ 27 (జనం సాక్షి) :** వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన నేపథ్యంలో మీడియా సమావేశాన్ని మంత్రి నిర్వహించారు.మీడియా సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా వరంగల్ టెక్స్టైల్ పార్కు కు చేరుకుంటారని అన్నారు. టెక్స్టైల్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం పరిశీలిస్తారని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్టైల్ పార్కు సందర్శన అనంతరం పూర్వ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలిస్తారని అన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులపై అధికారులతో సీఎం సమీక్షిస్తారని అన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని అభివృద్ధిపై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షిస్తారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీనికి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీగా, అదేవిధంగా ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ పై మొదటి అంశంగా చర్చించనున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ పథకం నిధులతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం, అదేవిధంగా అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తికి చర్యలు చేపట్టే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా శక్తి రుణాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. దశల వారిగా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్, కాళోజీ కళాక్షేత్రంపై కూడా చర్చించే అంశాల్లో ఉన్నాయని పేర్కొన్నారు

**కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రుల సమావేశం**

మీడియా సమావేశానికి ముందు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,ఇతర ఉన్నతాధికారులతో మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మాట్లాడారు. ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 27(జనంసాక్షి) :** జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజింగ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం, లక్నవరం, తాడ్వాయిలోని బ్లాక్ బెర్రీ ఇలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టార్టింగ్ పాయింట్ ఐన లవ్వాల, ట్రిక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివ కుమార్, డిప్యూటీ ఎస్ ఓ లక్ష్మినారాయణ, టూరిజం ఏ ఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వర ఆలయంలో డీఎఫ్ఓ పూజలు

**పాలకుర్తి, జూన్ 27 (జనంసాక్షి) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జనగామ జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ఆమెను శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్యక్రమాలను పరిశీలించిన సెంట్రల్ టీం



**ములుగు ప్రతినిధి, జూన్ 27(జనంసాక్షి) :** జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్,ఎన్ హెచ్ ఎం ద్వారా అమలవుతున్న జాతీయ కార్యక్రమాలను పరిశీలించేందుకు, సెంట్రల్ టీం డాక్టర్ అనురాధ మెడోజు సీనియర్ రీజినల్ డైరెక్టర్ మరియు డాక్టర్ పర్వీన్ సుల్తానా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రెండు రోజులు పరిశీలించేందుకు విచ్చేశారు. వీరికి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ పరిశీలన బృందాని ఆహ్వానించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటుగా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు మరియు సాంబయ్య డిపిఎంవో వారితో మొదటగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాలో కీటక జనిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధి నియంత్రణ పై అమలవుతున్న తీరును గూర్చి సవివరంగా పరిశీలన బృందం తెలుసుకున్నారు. అనంతరము జిల్లా ఆసుపత్రి ని సందర్శించారు. జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ జగదీశ్వర్ సూపర్డెంట్ ఆసుపత్రిలో అమలు అవుతున్న కార్యక్రమాలు అన్నింటిని వివరించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆసుపత్రి లో నిర్వహించు కాన్పులకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రం అందులో లభించు సౌకర్యాలు, ఐసీయూ వార్డ్, బ్లడ్ బ్యాంకు, సైకియాట్రిస్టు అందించు సేవలపై, వివరించారు. పాలియేటు కేర్ ద్వారా అందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలను డాక్టర్ వినయ్ వివరాలు పరిశీలన బృందానికి తెలిపారు. ఈ సమయంలో ఆస్పత్రిలోని రోగులను కూడా పరిశీలన బృందము వారు పొందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం వెంట ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, ఆయుష్ వైద్యాధికారి సునీత, మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్ భాస్కర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు అభినందన సభ

**దంతాలపల్లి జూన్ 27(జనం సాక్షి) :** దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసినటువంటి టిపిటిఎఫ్ నరసింహులపేట, దంతాలపల్లి మండలాల్లో ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేసి పదోన్నతి పై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం మెమెంటు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి టిపిటి ఎఫ్ మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, నరసింహుల పేట మండల అధ్యక్షులు వి.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి వై.క్రాంతి కుమార్, ముఖ్యఅతిథిగా మహబూబాద్ టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జింకల వెంకట నరసయ్య, సురేందర్ గుప్తా, కొండ రమేష్, బిక్షం, రామలింగం, రవీంద్ర చారి, పద్మావతి మేడం బొమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యలపై పోరాడుతా

### అర్చకుల మండల సంఘం నాయకులు రమణ శర్మ



**దంతాలపల్లి జూన్ 27(జనం సాక్షి):** అర్చకుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అర్చకుల సంఘం మండల నాయకులు రమణ శర్మ మండలంలో ధూప దీప నైవేద్య సంఘం అర్చకులు వివిధ మండలాలైన మరిపెడ నరసింహులపేట, దంతాలపల్లి, చిన్న గూడూరు, తొర్రూరు ,పెద్దవంగర, మండలాల్లో విస్తృత స్థాయి సమావేశము నిర్వహించడం జరిగినది కృష్ణమాచార్యులు అధ్యక్షతన మండల బాధ్యులుగా పోలంపల్లి రమణ శర్మ బొడ్డుపల్లి మహేష్ కుమార్ లను నూతనంగా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వరాచారి, శేఖర్ ,రఘురాం శర్మ, సాయి, శ్రీ శర్మ, మధు, దేవేందర్, సాధు,బి నవీన కుమార్ చంద్రశేఖర్ ఫణి కుమార్ గీతా చారి సంపత్ కుమార్ చార్యులు భాస్కరాచారి అర్చకుల సమస్యలు ఆర్థిక వనరులపై చర్చలు జరిగినవి అర్చకుల అభివృద్ధి కై పలు తీర్మానం చేస్తామన్నారు.

# వివిధ కేసుల్లో నిందితులైన 33 మంది జైలుకి తరలింపు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల పోలీస్ సర్కిల్ పరిధిలో గల చిట్యాల, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల , గణపురం పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల వివిధ కేసులలో నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులను భూపాలపల్లి కోర్టులో వాయిదాలకు సరైన సమయంలో హాజరుకాని వారిపై మేజిస్ట్రేట్ నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేయడం జరిగింది. కాగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు గారి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయిన 33 మంది నిందితులను అదుపులోకి తీసుకొని గురువారం కోర్టులో హాజరు పర్చారు. వారిని భూపాలపల్లి మేజిస్ట్రేట్ రామచంద్రారావు ఉత్తర్వుల ప్రకారం తిరిగి ఖమ్మం జైలుకు తరలించినట్లు ఎస్పి తెలిపారు. ఇప్పటికైనా వివిధ కేసుల్లో నిందారోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా కోర్టు నిర్దేశించిన సమయానికి కోర్టులో హాజరు అయ్యి కోర్టు విచారణకి తప్పనిసరిగా సహకరించాలని, లేనియెడల నాన్ బెయిలబుల్ వారంట్ జారీ అయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న చిట్యాల సీఐ డి.మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, గణపురం ఎస్సై సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, మొగుళ్లపల్లి ఎస్సై అశోక్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్ సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# వృద్ధుల దీవెనలు పొందిన సామాజికవేత

## కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జూన్ 27 ( జనం సాక్షి)** సామాజిక సేవలు కను మరుగవుతున్న ఈ కాలంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన సామాజిక వేత కో దూరు శివకుమార్ గౌడ్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఎవరికి ఏ ఆపద వచ్చినా ఇంటికి పెద్ద కొడుకు లాగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు అందులో భాగంగానే గురు వారం గ్రామంలోని సుమారు 150 మంది వృద్ధులకు చేతి కర్రలను ఇచ్చి వారి నడకకు చేయూతనందించిన కోడూరి శివకుమార్ గౌడ్ . వృద్ధాప్యంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులమైన మాకు చేతి కర్రలను ఇచ్చి మాకు సాయం అందించి నందుకు కోడూరు శివకుమార్ గౌడ్ ను వృద్ధులు దీవించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పీ టీసీ మల్ల సిద్ధిరాములు తాటికొండ నరసింహ చారి బడకోలు శ్రీనివాస్ రెడ్డి భద్రయ్య శ్రీకా ంత్ తేలు శ్రీనివాస్ అంబాల క్రాంతి కుమార్ పసుల కమలాకర్ మరియు గ్రామస్తులు ఉన్నారు

# పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని కలిసిన రాందేవ్



**వరంగల్ ఈస్ట్, జూన్ 27 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసి రాందేవ్ గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్, హనుమ కొండ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర అటవీ పర్యాటక దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, టీ విద్యాసాగర్, ఆరెల్లి రవి, సతీష్, వెంకటేష్, రమ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఉద్యోగ అవకాశాలు కల్పించండి

## కేంద్రమంత్రి ని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్




**బచ్చన్నపేట జూన్ 27 ( జనం సాక్షి)** తెలంగాణలోని జనగామ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వాస్విక్ ఫౌండేషన్ అధినేత నరేష్ కుమార్ గురువారం స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంటర్ప్రెనేర్షిప్ శాఖ కేంద్ర మంత్రి అయిన చౌ దరి జయంత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపయోగపడేవిధంగావారిలోఉన్ననైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందివ్వడానికి (వృత్తి విద్యా నైపుణ్య కేంద్రాలని) స్కిల్ డెవలప్మెంట్ మరియు కెరియర్ గైడెన్స్ కమ్యూనికేషన్ సెంటర్ నీ ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసి శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చూడాలని కోరడం జరిగిందన్నారు దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందిస్తూ నేను వచ్చేనెలలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నాను అప్పుడు జనగామ ప్రాంతాన్ని సందర్శించి మిరుకోరిన విధంగా ఏర్పాటు చేయడానికి కృషిచేస్తానని తెలిపారు.

# రామచంద్రపురం గ్రామ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహాయం

**బచ్చన్నపేట జూన్ 27 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం గ్రామ పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థులైన వాట్సాప్ గ్రూప్ సభ్యులు పాఠశాలకు గ్యాస్ స్టవ్ అందించగా అదే గ్రామానికి చెందిన ఆముదాల భూపాల్ రెడ్డి సిలిండర్ డొనేట్ చేశారు . పాఠశాలకు గ్యాస్ స్టవ్. సిలిండర్ ఇచ్చి సహాయం అందించినందుకు ఉపాధ్యాయులు. వంట సిబ్బంది వారికి అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. ,గొట్టి చంద్రం అనసూయ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శామ్మోహన్ రాజు.ఉపాధ్యాయులు ఐలయ్య. ఉషారాణి. అంగన్వాడి సిబ్బంది ఉన్నారు



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి విజయవంతం




**జనగామ ప్రతినిధి, జూన్ 27(జనంసాక్షి ):** దేశ రాజధాని ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక అవకతవకలు చేస్తూ అదేవిధంగా నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల కోసం లీక్ చేసినందుకు నిరసనగా ఈరోజు దేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా భావిస్తూ 23 లక్షల విద్యార్థులకు అండగా యువజన కాంగ్రెస్ ఉంటుందని ఈరోజు జంతర్ మంతర్ లో మహా ధర్నా నిర్వహించి , అనంతరం పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మరియు వివిధ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, అదేవిధంగా జనగామ జిల్లాలో ఉన్న వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక ప్రభాకర్ యాదవ్, హరీష్ గౌడ్ ,హరికృష్ణ, యాకన్న ,ప్రవీణ్ యాదవ్ ,అభిరాం నాయక్ ,రాజు, రమేష్ తదితరులు పాల్గొని పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేసారన్నారు.

## బైంసా పట్టణం పద్మశాలి సంఘం తరపున ఎమ్మెల్యే రామారావు పటేల్ కు సన్మానం



**భైంసా జూన్ 27 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ పద్మశాలి సంఘం వారు గత రెండు సంవత్సరాల క్రితం భక్త మార్కండేయ ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు ఆలయ న నిర్మాణం కొరకు పద్మశాలి సంఘం తరపున కిసాన్ గల్లీ లోని అయ్యప్ప టెంపుల్ పక్కకు భక్త మార్కండేయ మందిరం కొరకు 40 లక్షల నిధులను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ చొరవతో దేవాదాయ శాఖ తరపున మంజూరు చేశారు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కు పద్మశాలి సంఘం తరపున సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కాశిరాం. వెంకటేష్. సాదుల కృష్ణ దాస్. శివకుమార్ (మారుతి ప్రింటర్స్). హనుమాన్లు. ధర్మ పురి. రాములు. సోమేశ్. మధు. దత్తు. సాయన్న. కోటేశ్వర్. రాందాస్. మోహన్. మురళి. గోపాల్. నారాయణ. నరసయ్య. పోశెట్టి. సంఘ సభ్యులు పాల్గోన్నారు.

# రైతులను ముంచిన డిసిఎంఎస్

## ధాన్యం విక్రయించిన రైతులకు న్యాయం చేయాలి
## దోపిడీకి డిసిఎంఎస్ మేనేజర్ బాధ్యత వహించాలి
## పిఎసిఎస్ కి ఎలాంటి సంబంధం లేదు
## పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హర్, జూన్ 27(జనంసాక్షి)** మండల పరది లోని కొయ్యూరు డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి తరుగు పేరుతో ధాన్యం కోతకు గురై మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్లు మల్కా ప్రకాష్ రావు, వొన్న తిరుపతి రావులు డిమాండ్ చేశారు. బుధవారం పిఎసిఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడాతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన దోపిడీకి పిఎసిఎస్ కు సంబంధం లేదని అన్నారు. రమేష్ రెడ్డి అనే వ్యక్తి కొయ్యూరు కేంద్రంగా గత పదేళ్లుగా చలామణి అవుతూ డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాలను నడుపుతూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నాడని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో మోసాలకు అంతేలేకుండా పోయిందని అన్నారు. డిసిఎంఎస్ లో కోతకు గురైన రైతుల విషయం పై కరీంనగర్ డిసిఎంఎస్ మేనేజర్ తో మాట్లాడినట్లు తెలిపారు. రమేష్ రెడ్డి రైతులకు చేసిన మోసాలకు డిసిఎంఎస్ మేనేజర్ బాధ్యత వహించాలన్నారు. ధాన్యం కోతకు గురై మోసపోయిన రైతులకు న్యాయం చేయకుంటే సహించేది లేదని హెచ్చరించారు.

# కరెంటు కు మూగ జీవలా బలి

## కొనసాగుతున్న పశువుల మరణాలు

**మల్హర్, జూన్ 27(జనంసాక్షి)** విద్యుత్ తీగలకు మూగ జీవలు మరణాలు మండల పరదిలో పలు గ్రామాలలో కొనసాగుతుంది అని రైతు లు ఆందోళన చెందుతున్నారు. గురువారం రోజు కొయ్యూరు గ్రామానికి చెందిన తెప్పల మధుసూదన్ కి చెందిన నాలుగు జెర్సీ ఆవులు, ఒక ఎద్దు పంట పొలాల్లో మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి పశువులపై పడిపోవడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. పశువుల విలువ దాదాపు ఐదు లక్షలు వరకు ఉంటుంది అని రైతు తెలిపారు.రైతును ప్రభుత్వం పరంగా అదుకోవాలని రైతు కన్నీటి తో వేడుకుంటున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎంపిపి మాలహల్ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి రైతును ఓదార్చారు.రైతు కు నష్టం పరిహారం అందించాలి అని రైతులు కోరారు.



# గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

## రవికుమార్ గంగారం ఎస్సై





**గంగారం జూన్ 27 (జనం సాక్షి )**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడుంబా రహిత మహ బూ బాబాద్ జిల్లా లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గంగారం మండలంలోని తిరుమలగండి తండా గ్రామం లో ఎస్సై రవికుమార్ తన సిబ్బంది తో గుడుంబా స్థావరాల పై దాడులు చేయడం జరిగింది. ఈ యొక్క తనికీలలో 150 లీటర్లు చక్కెర పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన, అమ్మిన అట్టి వారి పై కఠిన చర్యలుంటాయని హెచ్చరించడం జరిగింది. ప్రమాదకరమైన వ్యర్థాల తో గుడుంబా తయారు చేస్తున్నారు అని, దాన్ని తాగితే ప్రజల ప్రాణాలకు ప్రమాదమని చెప్పారు. అమ్మకాల గురించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలిస్ వారికి సమాచారం అందిం చాలన్నారు. ఎస్సై రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా పూండ్రు నవీన్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 27 , (జనం సాక్షి) :**భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జనగా మ జిల్లా కార్యదర్శిగా మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన పూండ్రు నవీన్ రెడ్డి ని నియమించ డం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగ రాజ వెంకట నరసింహారెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడురాజవెంకట నరసింహారెడ్డి గురువారం నవీన్ రెడ్డి కినియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో భారతీ య జనతా యువమోర్చా జనగామ జిల్లా కార్యదర్శిగా నియమించిన బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డికి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగ రాజవెంకట నరసింహారెడ్డి కి, తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ కి,రాష్ట్ర నాయకులు కేవీ ఎల్ఎన్ రెడ్డి కి,బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపెల్లి సుభాష్ కి,బిజెపి డోర్నకల్ నియోజకవర్గం ప్రబారి బీరప్ప కి,బిజెపి వరంగల్ పార్లమెంటు కో-కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి కి,బిజెపి స్టేషన ఘనపూర్ నియోజకవర్గం ఐలోని అంజిరెడ్డి కి,బీజేవైఎం రాష్ట్ర జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు శానబోయిన మహిపాల్ కి,బీజేవైఎం సీనియర్ నాయకులు శరత్ కుమార్ కి,వినోద్ కుమార్ కి,బీజేవైఎం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కన్వీనర్ దూసరి విజయ్ కుమార్,బిజెపి స్టేషన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ధర్మారం లో ఎమ్మెస్పి నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**భీమదేవరపల్లిబీజూన్27జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో గురువారం మండల కమిటీ ఎమ్మెస్పి మండల అధ్యక్షులు పారునందుల సురేష్, మండల ఉపాధ్యక్షులు కాదాస్ ప్రవీణ్, మాడుగుల ప్రభుదాస్, ఆధ్వర్యంలో గ్రామా కమిటీ ఎన్నుకున్నారు. ఈ గ్రామ కమిటీకి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు భీమదేరేపల్లి మండల ఇన్చార్జి బండారు సురేందర్ మాదిగ హాజరై జూలై 7న ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల అవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడం కొరకు నూతన గ్రామ కమిటీలు నిర్మాణం చేస్తూ జులై 7న ఆత్మగౌరవ కవతును విజయవంతం చేయడం కోసం నూతన కమిటీ ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులు వంటల అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కిరణ్, ప్రధాన కార్యదర్శి కొంకట వరప్రసాద్, సహాకార కార్యదర్శి రుద్రారపు అజిత్, కార్యదర్శి గంగారాం లెనిన్ రెంటాల విజయ్ కుమార్ లను ఎన్నుకున్నారు.

## ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**పలిమెల, జూన్ 27 (జనం సాక్షి)** మండలంలోని సరా వ్యయిపేటలో ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీని ఎన్ను కు న్నారు. ఎంఆర్పిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మం దకృష్ణ ఆదేశాల మేరకు పలిమెల మండల ఇంచార్జ్ పత్తి మల్లేష్ అధ్యక్షతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకిఅధ్ యక్షులుగా తిప్పనపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులుగా కలుగూరి రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కలు గూరి సాగర్, కార్యదర్శిగా కలుగూరి దిలీప్, సాంస్కృతిక కార్యదర్శిగా చిట్యాల నాని, కోశా ధికారిగా కలుగూరి రణధీర్, ప్రచార కార్యదర్శిగా తిప్పనపల్లి శివాజీ లను ఎన్నుకోవడం జరిగిందిపలిమెల మండల ఇంచార్జ్ పత్తి మల్లేష్ మాట్లాడుతూ వచ్చే నెల జూలై 7వ తారీకున ఓరుగల్లు పట్టణంలో జరిగే మాదిగల ఆత్మ గౌరవ మహా బహిరంగ సభను మరియు కవాత్ ను ప్రతి ఒక్కరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## ఉపాధిహామీ కూలీల డబ్బుల జాడేది

### నెలలు గడుస్తున్నా కూలీల ఖాతాలో పడని డబ్బులు

### పట్టించుకోని అధికారులు



**మల్హర్,జూన్ 27(జనంసాక్షి)** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల డబ్బులు ఖాతాలో పడడం లేదనికూలీలు మండిపడుతున్నారు. జోరు ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు తీవ్ర ఎండలు సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పనులు చేస్తే కూలీలకు డబ్బులు ఇవ్వడంలో అధికారులు విఫలమవడం పట్ల కూలీలు అగ్రహవేశానికి లోనవుతున్నారు. పొ లం పనులు సేను పనులు సైతం పక్కకు పెట్టి ఉపాధి పనులు చేస్తే పూట గాడుస్తుందని పనులకు వెలితే తమ ఖాతాలో డబ్బులు వేయకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆక్షేపిస్తున్నారు. అట్టడుగు వర్గాలను అభివృద్ధిపరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకువస్తే మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులకు ఆ చట్టాలు ఏమి వర్తించి నట్లుగా కనిపించడం విడ్డూరని తలపిస్తుంటున్నట్లు వాళ్లు పేర్కొంటున్నారు. ఏదేమైనా తాము చేసిన ఉపాధి హామీ కూలీ డబ్బులు త్వరితగతిన ఇప్పించాలని జిల్లా స్థాయి అధికారి కలెక్టర్ చెరువుతో తమ కూలీ డబ్బులు అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లేని యెడల జిల్లా స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చ రించారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కల్సిన సెంట్రల్ జోన్ డీసీపీ



**వరంగల్ ఈస్ట్, జూన్ 27 (జనం సాక్షి)** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మొక్కను అందజేశారు.

## తహసిల్దార్ ఆఫీసుల్లో ప్రజావాణి నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ప్రతి సోమవారం అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో గురువారం సమావేశం నిర్వహి ంచారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ, ధరణి, మీ సేవా దరఖాస్తులు, ఎఫ్ లైన్ దరఖాస్తులు, సర్వే ప్రక్రియ, భూములకు మార్కెట్ వ్యాల్యూ నిర్దేశించడం తదితర అంశాలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రేషన్ అధికారులతో చర్చిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించాలని సూచించారు. అలాగే తప ాసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూ సమస్యలకు ధరణిలో ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అవగాహన కల్పించడానికి హెల్ప్ డెస్క్ లో సహాయకులను కేటాయించాలని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా, ప్రజావాణి హెల్ప్ డెస్క్ ల్లో దరఖాస్తులు ఏ విధముగా చేయాలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని అట్టి దరఖాస్తులను ఆయా మండలాల్లోనే పరిష్కరించే విధముగా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుండి మన జిల్లాకు సిఫారసు చేసిన దరఖాస్తులు 135 ఉన్నాయని దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టి పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు. సమస్య పరిష్కారంపై తప్పనిసరిగా దరఖాస్తుదానికి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మండలాల వారిగా ధరణి, మీ సేవా దరఖాస్తులు పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ రెండు రోజుల్లో దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సక్సేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి నోటీసులు జారీ చేయాలని, అభ్యంతరాలు రాకుంటే సక్సేషన్ చేయాలని, అట్టి నోటీస్ తహసీల్దార్, పంచాయతి కార్యాలయంలో ప్రదర్శి ంపచేయాలని ఆయన తెలిపారు. భూ సర్వే కొరకు వచ్చిన ఎఫ్ లైన్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి ని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు భూములకు మార్కెట్ ధర నిర్ణయించాల్సి ఉన్నందున తహసిల్దారులు మార్కెట్ నిర్దేశిస్తూ జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి దేవరాజ్, సబ్ రిజిస్ట్రార్ రంజిత్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## బదిరిల వారది..వికలాంగుల ఉద్యమ సారది హెలెన్ కిల్లర్ 144వ జయంతి

**డోర్నకల్/కురవి, జూన్ 27,జనం సాక్షి న్యూస్:**బదిరిల వారది వికలాంగుల ఉద్యమ సారది హెలెన్ కిల్లర్ 144వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు గురువారం కురవి మండల కేంద్రం నందు సయ్యద్ ఖాజా మాట్లాడుతూ... ఉద్యమ సారది హెలెన్ కిల్లర్ తన జీవితాన్ని ఆందుల సేవకు స్వచ్చంద గా అర్పించులోని అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ద బ్లైండ్ సంస్థ నీ స్థాపించి దాని నిది సేకరణకు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించారన్నారు.సమావేశాలు,సదస్సులు నిర్వహించి భారీ స్థాయి లో నిధులను సేకరించి వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేశారు అని అన్నారు. ఆమె స్పూర్తి తో రాష్ట్ర మొత్తం మీద ఉద్యమాలు నడుస్తున్నాయి అని, ఆసరా మరియు చేనేత అరు నెలలు గడిచినా పించన్ పెంపు ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుతం పెన్షన్ పెంపు సాధన కోసం ఉద్యమానికి చేయూత లబ్ధిదారులు సిద్దం కావాలి, అలాగే బ్యాక్ లాక్ పోస్టులు మరియు బస్ వికలాంగుల ఉచిత ప్రయాణం,2024 నుంచి కొత్త పెన్షన్ పెంపు అమలయ్యేలా




కృషి చేయాలని అన్నారు. ఇండ్లు,వికలాంగుల పరి కరాలు అందించే విధంగా చూడాలని రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా ప్రభుత్వన్ని డిమాండు చేశారు.ప్రతి నెల కలెక్టర్ కార్యాలయం నందు స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించాలి, 2016 నూతన చట్టాలు అమలు చేయాలి, నామినేటెడ్ పోస్టులు అర్హులైన వికలగులకి కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముతినేని సీతారామయ్య, బతిని వెంకన్న, కే మల్లికార్జున, మనెమ్మ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ లారీలపై చర్యలు తప్పవు

## ఎస్సై టీవిఆర్ సూరి




**మంగపేట జూన్ 27(జనంసాక్షి)**లారీలో పరిమితికి మించి ఓవర్ లోడ్ తో వెళ్లే ఇసుక లారీల పై కఠిన చర్యలు తప్పవని ఎస్సై టివిఆర్ సూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపాడు.అత్యాశతో ఓవర్ లోడుచేస్తు రోడ్డు డ్యామేజ్ కు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపాడు. .ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఒక్క మంగపేట పిఎస్ పరిధిలోనే ఇప్పటి వరకు 15 కేసులలో 25 లారీలను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్ కి అప్పగించడం జరిగిందని వెల్లడించారు.ఇసుక వ్యాపారం చేసేవారు సరైన పద్ధతిలో వ్యాపారం చేయాలని లారీలో పరిమితికి మించి ఇసుకను రవాణ చేయకూడదని హెచ్చరించాడు.లారీలు ఓవర్ లోడ్తో వెళ్ళటం వలన రోడ్డు డ్యామేజీ కావడంతో పాటు ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుతుందని తెలిపాడు. ఓవర్ లోడు వంటి అక్రమాలు జరిగితే పోలీస్ శాఖకు తక్షణమే సమాచారం అందించాలని ఎస్సై టివిఆర్ సూరి విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నల్లబెల్లి జూన్ 27 (జనం సాక్షి):** మండల కేంద్రానికి చెందిన ఈర్ల రమేష్ కూతురు వైష్ణవి భర్త వేధింపులు తాళలేక ఇటీవల కాలంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జెడ్పిటిసి బానోత్ హరినాథ్ సింగ్ ను పరామర్శించారు. అతని వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాజీ వార్డు సభ్యులు మహేందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిపనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ



**ములుగు ప్రతినిధి,జూన్ 27(జనంసాక్షి).**ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ వెంకటపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పూర్తి చేయాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాల సమస్యల పై సమీక్ష సమావేశం

## నిర్వహించిన అదనపు కలెక్టర్ పి శ్రీజ



**ములుగు ప్రతినిధి,జూన్ 27(జనం సాక్షి).** అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీజ, జిల్లా సంక్షేమాదికారి కార్యాలయంలో సి డిపిఒ లకు మరియు సుపర్వైసర్లకు అంగ న్వాడీ ఆధు నీకరణ మరియు త్రాగు నీరు, టాయిలెట్స్ నిర్మాణం కి సంబంధించి ఎక్క డెక్కడ అవసరం ఉన్నది వాటిని గుర్తి ంచి రిపోర్ట్ తయారు చేసి ఇవ్వవల సినది గా ఆదేశించారు. ప్రభుత్వం ఇందకై నిధులను సమకూర్చినదని అత్యవసరంగా రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 10 అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు, 100 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యం, 200 టాయిలెట్స్ నిర్మాణం కి మంజూరయ్యాయి. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాం డ్రెస్సెస్ కుట్టించుటకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించి కుట్టిస్తున్నమన్నారు.మొత్తం 3సం.నుండి 5 సం.3196 పిల్లలు కాగా వారిలో బాలురు 1642 మందికిమరియు బాలికలకు 1554 యూనిఫాం కుట్టించి అందిస్తున్నామని చెప్పారు.ఈ రివ్యూ మీటింగ్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనిన, సీడీపీఓస్ స్వాతి, శిరీష, మల్లీశ్వరి,హేమలత, ముతమ్మ మరియు 4 ప్రాజెక్టుల సూపర్వైజర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి..ముద్దరబోయిన సోమయ్య

**పెద్దవంగర జూన్ 27(జనం సాక్షి )** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కేంద్రానికి చెందిన ముదరబోయిన సోమయ్య,( 60 )అనారోగ్యంతో మృతి చెందాడు గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని వారి భౌతికాయాన్ని సందర్శించి వారికీ నివాళులు అర్పించి మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్,తరువాత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, సురేష్ మాట్లాడుతూ సోమయ్య పార్టీలో చాలా చురుకుగా పాల్గొనేది ప్రతి కార్యక్రమంలో ముందుండి నడిచేవాడు అలాంటి వ్యక్తిని చాలా బాధాకరంగా ఉన్నది.వారి వెంట బొజ్జ శంబయ్య,యాట యాకయ్య, గుంశావాలి, రాపోలు కృష్ణ అప్పలశెట్టి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై మహిళా సంఘాల సభ్యులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ



**బచ్చన్నపేట జూన్ 27 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని మహిళా సంఘాల గ్రామైక్య సంఘాల అధ్యక్షులు సమావేశంలో సైబర్ సెక్యూరిటీ, సైబర్ జ్ఞాన్ పై అవగాహన పరుస్తున్న డిజిటల్ సేవా, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు రా పెల్లి జ్యోతి వెంకటేష్, గురువారం శిక్షణలో భాగంగా వారు మాట్లాడుతూ.టెక్నాలజీ జీవితంలో ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు అన్ని స్థాయిలలో అనగా కార్మిక కర్షక వ్యాపార సంబంధించిన ప్రతి స్థాయిలలో మనం ప్రతినిత్యం వ్యాపార సంబంధమైన కార్యక్రమాలు పేపర్ లెస్ అనగా పేపర్ లేకుండా మరియు నగదు లేకుండా వ్యాపార లావాదేవీలు చేస్తా ఉన్నాం అలాగే సోషల్ మీడియా సామాజిక మాధ్యమాలను ఉపయోగించి జీవితంలో అవి కూడా ఒక భాగమైపోయి ఉన్నాయి, ఈ తరుణంలో సామాజిక మాధ్యమాన్ని తస్కరణ అనగా హ్యాకింగ్ చేసి కొంతమంది పైశాచిక ఆనందం మరియు మన వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన రహస్యాలను వారు దొంగిలించడం జరుగుతుంది ఇదే కాకుండా మన వ్యాపార సంబంధించినటువంటి కార్యక్రమాల్లో దూరి మన యొక్క నగదు లావాదేవీలను సైతం దొంగిలించడం జరుగుతు ఒదన్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వ్యాపార సంబంధి ంచినటువంటి నగదును ఆన్లైన్ ద్వారా అనగానెట్ బ్యాంకింగ్, భీమ్ ఆప్ ,ఫోన్ పేమరియు గూగుల్ పే వంటి అప్లికేషన్ ద్వారా మనము వ్యాపార లావాదేవీలను నగదు పంపకుండా చేస్తున్నామని ఇట్టి వాటిపై ఎలాంటి సైబర్ సంబంధించినటువంటి నేరం అనగా హ్యాక్ కు గురికాకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ కోర్సును డిజిటల్ సేవా వారు ఉచితంగా వీరికి అట్టి దానిపై అవగాహన మరియు వారికి ఆన్లైన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ శిక్షణ ఇచ్చుటకు గ్రామంలో పదవ తరగతి పైన చదువుకున్న మహిళలకు సంఘాల సభ్యులకు ఉచితంగా శిక్షణ తో పాటు సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఎవరైతే అట్టి శిక్షణ కావలసినవారు రా పెల్లి వెంకటేశ్వర్లు డిజిటల్ సేవా ఫోన్ నెంబర్ 9985876851 బచ్చన్నపేట గారిని సంప్రదించగలరని ఈ యొక్క కార్యక్రమంలో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు గారు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి గారు మరియు మండల సమైక్య పాలకవర్గం ఎం శాంతి, లత మరియు గ్రామ సంఘాల సమైక్య సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు తప్పవు : సిపిఎం



**మంగపేట జూన్ 27(జనంసాక్షి)**ఎన్నికలవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై గుప్పించిన హామీలను అమలు చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఎం మండల కార్యదర్శి జాగటి చిన్న హెచ్చరించాడు. గురువారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడాతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశాడు.రైతాంగానికి హక్కుపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.రైతులకు రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని పంట సహాయము కూడా వెంటనే ఇవ్వాలని కోరాడు. పాస్ పుస్తకాలు రాని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ నిధులు ఏమీ అందడం లేదని పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులను గుర్తించి అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సరైన సాగునీటి వసతులు లేవన్నారు.ములుగు జిల్లాను ఆనుకొని ఉన్న గోదావరి జలాలు ములుగు జిల్లా వ్యవసాయ రంగానికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.వర్షాకాలంలో గోదావరి నదిని అనుకోని ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలుచేపట్టాలని, గోదావరి నదిని ఆనుకుని ఉన్న పొదుమూరు కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరైన ఇంతవరకు పనులు పూర్తికాక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు పరచాలని చేపడతామని చిన్నా ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. ఈ సమావేశంలో ఆయన వెంట సిపిఎం నాయకులు కుర్సం చిరంజీవి, మడ విజయ్ కుమార్, రవి తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో అధిక ధరలకు పాఠ్యపుస్తకాల విక్రయాలు

**నల్లబెల్లి జూన్ 27 ( జనం సాక్షి):**అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న మండల కేంద్రానికి చెందిన ఆదర్శవాణి ప్రవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు ఎంఈఓ కార్యాలయంలో గురు వారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విచ్చలవిడిగా, అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఒకపక్క ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అమ్మ కూడదని నిబంధనలు పెడుతున్న వాటిని తుంగలో తొక్కి కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శవాణి ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

## బండ్ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి



**ములుగు ప్రతినిధి,జూన్ 27(జనంసాక్షి).**పసాద్ స్కీం లో భాగంగా మం జూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పను లలో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శా ఖ ఇంజనీరింగ్ అధికా రులను జిల్లా కలెక్టర్ దివా కర టి ఎస్ ఆదేశిం చారు .గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామలోని ప్రసాద్ స్కీం లో మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ నిర్మాణ పనులను, రాపప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10 ఎకరాల స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ - 2, సెక్యూరిటీ క్యాబిన్ - 2, కాంపౌండ్ వాల్ %ు% అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నీటిపారుదల శాఖ డిఈ రవీందర్ రెడ్డి, టూరిజం శాఖ డిఈ రామకృష్ణ, ఏఈ విజయ్, తహసిల్దార్ సదానందం, ఎంపిడిఓ రాజు, ఎంపిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.